

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

శుక్రవారం 06- 06 - 2025

4 పేజీలు




# యోగాతో రుగ్మతలుదూరం, మానసిక ఉల్లాసం..



కె. వెత్రి సెల్వి, ఏలూరు జిల్లా కలెక్టర్..

గోదావరి తీరంలో యోగేంద్ర కార్యక్రమం..

యోగ స్పూర్తితో పులకించిన ప్రముఖ పుణ్యక్షేత్రం పట్టిసీమ..



**పోలవరం,జూన్ 5 మనం న్యూస్: యోగాతో** రుగ్మతలు దూరమవుతాయని, మానసిక ఉల్లాసం ఉంటుందని ఏలూరు జిల్లా కలెక్టర్ కె,వెట్రి సెల్వి అన్నారు. పోలవరం మండలం పట్టిసీమలో కొవ్వాడ అవుట్ ఫాల్స్ స్లూయిస్ గోదావరి గట్టున పర్యాటక శాఖ ఆధ్వర్యంలో గురువారం జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఏలూరు జిల్లా కలెక్టర్ కె సెల్వి వెట్రి, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ హాజరయ్యారు.పట్టిసీమ వీరేశ్వరుని ఆలయ సమీపంలో, ఉదయం గోదావరి సాక్షిగా, సూర్యోదయం ఉషస్సుల మధ్య, శరీరం, మనస్సు, శ్వాస ఏకమైన పవిత్ర క్షణాల్లో వెయ్యి మందితో యోగాసనాలు వేసి, యోగా యొక్క గొప్పతనాన్ని చాటారు. అనంతరం వన మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి దైవాంధిక జీవితంలో యోగ ఒక భాగం కావాలని కోరారు. గత నెల 21 నుండి జిల్లా అంతట యోగేంద్ర అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రధాని, ముఖ్యమంత్రి పిలుపుమేరకు జూలై21 న అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా అంతటా యోగేంద్ర అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంజరుగుతుందని అన్నారు. గ్రామ,మండల,జిల్లా స్థాయిలో యోగ ప్రాముఖ్యతను ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ యోగా చేయడం వలన మానవ శరీరంలో అన్ని అవయవాలు ఆరోగ్యవంతంగా పనిచేస్తాయని అన్నారు. నిత్యం యోగా చేసేవారు ఆరోగ్యంగా,ధృడంగా ఉంటారని అన్నారు.మానసిక ఒత్తిడిని జయించేలా ప్రతి ఒక్కరు యోగా చేయాలని సూచించారు.జిల్లా ఎస్ పి కేపీఎస్.కిషోర్ మాట్లాడుతూ రోజువారి ధైనందిక జీవితంలో ప్రతి ఒక్కరు ఎంతోకొంత మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని, దాని నుండి బయటపడడానికి యోగ సాధన మంచి మార్గమని ఆయన అన్నారు. యోగాతో రుగ్మతలకు దూరం కావచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.దాత్రి రెడ్డి, ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, జంగారెడ్డిగూడెం ఆర్డీవో యు.వి.రమణ, ఐటీడీఏ పీవో రాములు నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీ శుభం, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు, జిల్లా ఆయుష్ అధికారి కె.రాణి, పర్యాటక శాఖ మేనేజర్ ఎస్.పట్టాభి రామన్, పోలవరం తాసిల్దార్ సాయిరాజ్, ఎంపీడీవో శ్రీనివాస్ బాబు, కూటమి నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన కామినేని



**కైకలూరు, జూన్ 05 మనం న్యూస్:** పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు కైకలూరు మండలం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో తల్లి పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్బంగా కామినేని మాట్లాడుతు ముందుగా అందరికి పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపి పర్యావరణం లో మొక్కలు, వృక్షాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. అందుకే వృక్షో రక్షతి రక్షితః అన్నారు. మన పెద్దలు దాన్ని ఆసరాగా తీసుకుని ఈరోజు మన కేంద్ర ప్రభుత్వం మొక్క నాటితే సరిపోదు దాని ఎదుగుదలకు తొడ్పడాలని అమ్మ పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమాన్ని ఎంచుకున్నారు. కావున పర్యావరణాన్ని కాపాడుకుందాం ఆరోగ్యవంతంగా జీవిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శేషారావు కు శుభాభినందనలు తెలిపిన మంత్రి కందుల

నిరుద్యోగులకు శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేయాలని సూచన





**విజయవాడ జూన్ 4 మనం ప్రతినిధి** నిరుద్యోగులకు శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పనకు స్కిల్ డెవలప్ మెంట్ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్ డీసీ) కార్యాలయంలో ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తాడేపల్లి ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బూరుగుపల్లి శేషారావును కలిసి మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. తమకున్న అపూర్వ అనుభవంతో సమర్ధవంతంగా పని చేసి వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు శిక్షణ అందించి వారిలో నైపుణ్యం పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థకు బూరుగుపల్లి శేషారావు మంచి పేరు తీసుకువస్తారని ఆశిస్తున్నానన్నారు.

# 'క్వాలిటీ సర్టిఫికెట్'ను పరిచయం చేసిన ఆశీర్వాద్ ఆటా

**ఆశీర్వాద ఆటా నూతన ప్రచారకర్తగా ప్రముఖ నటి స్నేహ**

**దక్షిణ భారతదేశం లో నూతన టీవీసీ తో ఆశీర్వాద్ ఆటా ప్రచారం**

**నాణ్యత ప్రమాణాలపై హామీతో ఆశీర్వాద్ ఆటా**




**గాంధీనగర్ జూన్ 5 మనం న్యూస్:** భారతదేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ %ు% ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో 'నాణ్యత హామీ 'ని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్ %ు% అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. 'నాణ్యత హామీ? పేరుతో గురువారం నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు. దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగదారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు. ఆశీర్వాద్ తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియచేస్తుందన్నారు. గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్ మరియు ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించబడుతుందని చెప్పారు.

# ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్న కూటమి ప్రభుత్వం

**కాకినాడ మాజీ ఎంపీ. వంగా గీత.**



**కాకినాడ, జూన్ 5 మనం న్యూస్:** రాష్ట్రంలో కూటమిప్రభుత్వం కొలువుతీరి నేటికీ సంవత్సరం గడుస్తున్న ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చినహామీలనుఅమలు పరచకుండా కూటమినేతలు ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్నా రని కాకినాడ మాజీ ఎంపీ వంగా గీతావిశ్వనాథంవ్యాఖ్యానించారు ఇప్పటికే ఎన్డీఏ ప్రభుత్వం సుమారుసంవత్సరంవ్యవధిగడిచిపో యిన ఎన్నికలహామీలుప్రభుత్వం అమలుపరచడంలో విఫలమైంద ని పిఠాపురం వైయస్సార్ పార్టీ ఇన్చార్జి శ్రీమతి వంగా గీతా విశ్వనాథం ఆరోపిస్తున్నారు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రజలకుమెరుగైన సేవలుఅంది స్తూ అర్హులైన పేదలకు సంక్షేమం అభివృద్ధి మరోపక్క రైతులు పండించిన పంటలకు ఉచిత బీమా సౌకర్యం కల్పించి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతు పక్షపాతిగా పేరుగాంచార న్నారు కూటమి ప్రభుత్వం రైతులువద్దఎకరాకి700చొప్పున ఇన్సూరెన్స్ అంటూ రైతులవద్ద వసూలు చేసి రైతులకు ఎటువంటి భీమా వర్తింప చేయకుండా రైతుల నెత్తిపై భస్మాసుర హస్తం వేసిందని పిఠాపురం వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ వంగ గీత గురువారం ప్రత్యేక సమావేశంలో ఆరోపించా రు గొల్లప్రోలు మండలంలో కాలువల పూడికతీతల పేరుతో 50 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టిస్తున్నట్లు ఆరోపించారు. పంట కాలవలు పూడిక తీ తలు పనులు తూతూ మంత్రంగా నిర్వహిస్తూ కూటమి నాయకులు చేతులు దులుపుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్ అధికారులకు చిత్తశుద్ధి ఉంటే సీతానగరం లక్ష్మీపురం పంట కాలువలపరిస్థితిని పర్యవేక్షించాలని కాకినాడ మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాథం అధికారులను డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మద్యం షాపులను అమలుపరిస్తే కూటమి ప్రభుత్వం ప్రైవేటు మద్యం షాపులు విధానాన్నిఅమలు చేసి సంవత్సరం కాలంలోనే ప్రజల చేత.కోట్ల రూపాయలు మద్యాన్ని కూటమి ప్రభుత్వం ప్రజలతో తాగించేసారని మాజీ ఎంపీ వంగ గీత విమర్శించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వం తీరును గమనిస్తున్నారని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పార్టీకి ప్రజాధరణపుష్కలంగా ఉందన్నారు ముందు ముందు రానున్నరోజుల్లోకూటమిప్రభుత్వ నికి ప్రజలుసరైనసమాధానం చెబుతారని ఆమె అన్నారు .

## అమ్మవారి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- బూరూలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి**







**బిక్కవోలు, జూన్ 05, మనం న్యూస్ :** బిక్కవోలు మండలం కొంకుదురు గ్రామ శివారు గ్రామం కొంకుదురు సావారంలో బూరులమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి కి వేద మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ స్వాగతం పలికారు. వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో మహాభాగ్యమని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణంతో ఈ ప్రాంతం కొత్త ఆధ్యాత్మిక శోభను సంతరించుకుందన్నారు. ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఆ అమ్మవారి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని కాంక్షించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. గత రెండు రోజులుగా అష్ట పురోహితులతో గ్రామోత్సవం, పుణ్యాహవచనం, ఇత్యాది కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పిఠాపురం, అనపర్తి పపరిశీలకులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ప్రెసిడెంట్ కొవ్వూరి వేణు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ప్రెసిడెంట్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఈఈఎస్ఎల్ ఆధ్వర్యంలో ఇండక్షన్ కుక్‌టాప్‌లు & వంట పాత్రల సెట్ల పంపిణీ



**గాంధీనగర్ జూన్ 6 మనం న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఉమ్మడి భాగస్వామ్య సంస్థ అయిన ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నేషనల్ ఎఫీషియెంట్ కుకింగ్ ప్రోగ్రామ్ (ఎన్ ఈ సి పి) మొదటి దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు 11,400 ఇండక్షన్ కుక్‌టాప్‌లు మరియు స్టెయిన్‌లెస్-స్టీల్ పాత్రల సెట్‌లను పంపిణీ చేయడం ప్రారంభించింది. రాష్ట్రంలోని 55,607 అంగన్‌వాడీ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఈ పంపిణీ కార్యక్రమం ప్రారంభమైనది. ఈ పంపిణీ కార్యక్రమం రాష్ట్రంలోని 26 జిల్లాలను కవర్ చేస్తూ ప్రారంభించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ భాగస్వామ్యంతో అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి, విజయవాడ నియోజక వర్గ పార్లమెంటు సభ్యులు (ఎంపి) కేశినేని చిన్ని, విజయవాడ తూర్పు శాసనసభ సభ్యులు గద్దె రామ మోహన్ రావు, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ. సూర్య కుమారి, ఈఈఎస్ఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ), విశాల్ కపూర్, ఈఈఎస్ఎల్ %ు% ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఇతర సీనియర్ ప్రముఖులు హాజరయ్యారు. ఈ వేడుకలో, భాగంగా పాత్రల సెట్లతో కూడిన 05 ఇండక్షన్ కుక్‌టాప్‌లను అంగన్‌వాడీ కేంద్రాలకు లాంఛనంగా పంపిణీ చేశారు. విద్యుత్ మంత్రిత్వ శాఖ 'గో ఎలక్ట్రిక్' ప్రచారం కింద నవంబర్ 2, 2023న జాతీయ స్థాయిలో ప్రారంభించబడిన నేషనల్ ఎఫిషియంట్ కుకింగ్ ప్రోగ్రామ్ (ఎన్ఈసిపి), బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బిఈఈ ) మార్గదర్శకత్వంతో భారతదేశం అంతటా విద్యుత్ ఆదా చేసే విద్యుత్ వంట ఉపకరణాలను విస్తృతంగా స్వీకరించడాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## మంగళగిరిలో ధ్యాన సాధకులు

# డాక్టర్ కెకెఎన్ శ్యామలరావు మాస్టర్ కు ఘన సన్మానం





**అమలాపురం జూన్ 5 మనం ప్రతినిధి :** ధ్యాన బోధన సామాజిక సేవకు గుర్తింపుగా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారిచే గౌరవ డాక్టరేట్ అందుకున్న కొసనం కోట నాగశ్యామలరావు మాస్టర్ కు గురువారం సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బండారు ఆనంద ప్రసాద్, తిరుపతి శ్రీ శ్రీనివాస రామలింగేశ్వర దేవాంగ నిత్యాన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి నక్కిన చిన్న వెంకటరాయుడు, ఏపీ హైకోర్టు న్యాయవాది కర్రా రవి, రాష్ట్ర దేవాంగ ప్రతినిధులు మెట్ల విఠల్ రావు, అలంక నాగేశ్వరరావు.. మంగళగిరి నగరంలోని కొప్పురావు కాలనీలోని డాక్టర్ కెకెఎన్ శ్యామలరావు స్వగృహంకు చేరుకొని నాగశ్యామలరావు, విజయలక్ష్మి దంపతులను శాలువాలతో, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవకు గుర్తింపుగా ధ్యాన సాధకులు డాక్టర్ కెకెఎన్ శ్యామలరావుకు గౌరవ డాక్టరేట్ రావడం ఎంతో హర్షణీయమని అన్నారు. డాక్టర్ నాగశ్యామలరావు మంగళగిరి సీకే జూనియర్ కళాశాలలో 34 సంవత్సరాలు లెక్చరర్ గా పనిచేసి, 2019 జూలైలో ఉద్యోగ విరమణ పొందారని, గత 2008 వ సంవత్సరం నుండి పత్రీజీ వద్ద ధ్యాన విద్యను నేర్చుకుని పలు పాఠశాలల, కాలేజీలలోని విద్యార్థిని విద్యార్థులకు ధ్యాన విద్యను మరియు నైతిక, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని బోధిస్తూ విశ్రాంత జీవితంలో కూడా సామాజిక సేవల్లో నిమగ్నమయ్యారని తెలిపారు. తన అమూల్యమైన కాలాన్ని, ధనాన్ని, శక్తి సామర్థ్యాలను విద్యార్థినీ విద్యార్థులకు ధ్యాన తరగతులు నిర్వహిస్తూ, నైతిక, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని బోధిస్తున్నారని అన్నారు. సామాజిక సేవకు గుర్తింపుగా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు ఈ ఏడాది మే నెల 3వ తేదీన కన్యాకుమారిలోని వివేకానంద హాల్లో జరిగిన గౌరవ డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమంలో కేకేఎన్ శ్యామలరావు మాస్టారుకు గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని ప్రధానం చేశారని తెలిపారు. అలానే 34 సంవత్సరాలు అధ్యాపకునిగా డాక్టర్ కేకేఎన్ శ్యామలరావు మాస్టర్ అందించిన సేవలకు గుర్తింపుగా జూలై 27న పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ హిందీ విద్యాపీఠ్ యూనివర్సిటీ మధుర వారు న్యూఢిల్లీలో "విద్యా వాచస్పతి" అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మంగళగిరి అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అల్లక తాతారావు, కొండక వెంకటేశ్వరరావు, ఆనెం మల్లేశ్వరరావు, మాన్యం అచ్చియ్య, కటకం చినసత్యనారాయణ , యర్రా సత్యనారాయణ, కొమ్మన శివ, ఆకాశపు మల్లేశ్వరరావు, పిచ్చిక నాగ నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పంపిణీ చేసిన స్వదేశీ జాగరణ మంచ్





**విజయవాడ జూన్ 5 మనం ప్రతినిధి :** స్వదేశీ జాగరణ్ మంచ్ విజయవాడ మహానగర్ మహిళా ప్రముఖ గూడూరి పావని ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ సందర్భంగా మహిళలకు తులసి మారేడు మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ్ మంచ్ మహానగర్ ప్రముఖ క్రాంతి నాయర్ ప్రాంత పర్యావరణ ప్రముఖ నెల్లూరు కృష్ణారెడ్డి ప్రాంత ప్రచార ప్రముఖ బోయపాటి నాని చౌదరి పాల్గొన్నారు

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి

**పశ్చిమ తహసిల్దార్ ఇంతియాజ్**



**విజయవాడ , జూన్ 5 మనం ప్రతినిధి :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం బాధ్యతగా అలవర్చుకోవాలని విజయవాడ పశ్చిమ తహసిల్దార్ ఇంతియాజ్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా పశ్చిమ తాసిల్దార్ కార్యాలయంలో ఇంతియాజ్ ఆయన చేతుల మీదుగా మొక్కలు నాటి నీరు పోశారు. పచ్చదనాన్ని మరింత పెంచేందుకు కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విధిగా మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతను తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వనమహోత్సవం పేరుతో పెద్ద ఎత్తున కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిందన్నారు . విద్యా సంస్థలు, ఆసుపత్రులు ,ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించడానికి స్వచ్ఛమైన వాతావరణం అందించడానికి ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గెలాక్సీ ఎస్ 25 అల్ట్రాపై అద్భుతమైన ధరను ప్రకటించిన సామ్‌సంగ్




**గాంధీనగర్ జూన్ 5 మనం న్యూస్:** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ ప్రతిష్టాత్మక గెలాక్సీ ఎస్25 అల్ట్రాపై అద్భుతమైన పరిమితకాల ఆఫర్‌ను ప్రకటించింది. మొదట్లో రూ. 129999 ప్రారంభ ధరతో లభించిన గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా ఇప్పుడు కేవలం రూ. 117999 వద్ద అందుబాటులో ఉంటుంది. గెలాక్సీ ఎస్ 25 అల్ట్రాపై ప్రత్యేక ధర వద్ద రూ. 12000 తక్షణ క్యాష్‌బ్యాక్ కూడా కలిసి ఉంటుంది. వినియోగదారులకు ఈ ఆఫర్, మరింత ఆకర్షణీయంగా మలుస్తూ, గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా 24 నెలల నో-కాస్ట్ ఈఎంఐతో కూడా అందుబాటులో ఉంది. మెరుగైన లభ్యత కోరుకునే వినియోగదారులు నెలకు రూ. 3278 నుండి ప్రారంభమయ్యే నోకాస్ట్ ఈఎంఐని సద్వినియోగం చేసుకోవచ్చు.

## ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పెంపొందించడానికి కృషి చేయాలి.

**.జ్యోతుల నవీన్**



**జగ్గంపేట జూన్ 5: మనం న్యూస్ :** జగ్గంపేట గ్రామపంచాయతీ సెక్రెటరీ జి శివ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ జగ్గంపేట సత్యవేణి పేటలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పచ్చనం పెంపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అందులో భాగంగా మొక్కలను నాటాలని ఆదేశించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సామూహికంగా పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని తీసుకొచ్చినప్పుడే మొక్కలు సమృద్ధిగా పెరుగుతాయని వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చని దీనివల్ల ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం, స్వచ్ఛమైన గాలి నీరు లభిస్తాయని నవీన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పరిమి బాబు, పాండ్రంగి రాంబాబు, రేఖబుల్లి రాజు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఈవోపీఆర్డి భాస్కర్, కోండ్రోతు శ్రీను, పీల మహేష్, గెద్దాడ సత్యవేణి, ఉపాధి ఏపీఓ, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం కార్మికుల కు శిక్షణ

**కాట్రేనికోన జూన్ 5 మనం ప్రతినిధి :** జడ్పీ పి హై స్కూల్ చెయ్యేరు నందు మండల విద్యాశాఖ అధికారి ఎం. వెంకటరమణ అధ్యక్షతన డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన నిర్వాహకులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ గురువారం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ రుచికరమైన భోజనం అందించాలి మరియు భోజనం తయారు చేసే నిర్వాహకులు వ్యక్తిగత శుభ్రతను పాటిస్తూ, భోజనం వండేటప్పుడు ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వారికి వివరించుట జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెల్లి సురేష్, , నడింపల్లి సుబ్బరాజు , తహసీల్దార్ సునిల్ కుమార్ సొసైటీ ప్రెసిడెంట్ , ఎస్ఎంసి చైర్మన్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అగ్నిమాపక సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అంతకు ముందు పర్యావరణ దినోత్సవం సందర్భంగా చెయ్యేరు హై స్కూల్ నందు మొక్కలు నాటారు. కాట్రేనికోన హై స్కూల్ నందు మొక్కలు నాటే కార్యక్రమం లో ఎంపీడీఓ ఎస్ వెంకట చలం పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం మానవ మనుగడ కాపాడదాం





**తాళ్లపూడి, 5 జూన్ మనం న్యూస్ :** మొక్కలు నాటితేనే భవిష్యత్ లో ఈ సమాజం లో మానవుని మనుగడ మెరుగ్గా ఉంటుందని తాళ్లపూడి ఎంపిపి పోసిరాజు అన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయం లో ఎం.ఆర్.జి.ఎస్ అధికారులు అద్వర్యం.లో మొక్కలు నాటారు. రావూరుపడు లో టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ రేకపల్లి ముత్యాలరావు అద్వర్యం లో మొక్కలు నాటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప సర్పంచ్ తోట రామకృష్ణ అద్వర్యం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెద్దేవం గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.సాంబ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ పాల్గొన్నారు. ప్రజలందరూ కూడా ఇంటికొక మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పై ఉందని తెలియజేశారు. కూటమి నాయకులు నామన చిన్న బూరయ్య, గంగిరాజు దివాకర్, బట్టు రమేష్ పాల్గొన్నారు. జూన్ 5 పర్యావరణ దినోత్సవం సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా వేగేశ్వరపురం పంచాయతీ లో మొక్కలు నాతే కార్యక్రమాన్ని చేపట్టారు. సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశు రామారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం లో ద్వాక్రా వివోలు సిబ్బంది పాల్గొన్నారు.

మనం

శుక్రవారం 06 - 06 - 2025

# నారాయణ స్కూల్ పున ప్రారంభం



జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ (మనం న్యూస్ :నారాయణ విద్యాసంస్థలను పున ప్రారంభించిన చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్





**కర్నూలు, జూన్ 5 (హంస వాయిస్):** అత్యున్నత పరిమాణాలు మరియు నాణ్యతతో కూడిన విద్యను అందించడంలో దశాబ్దాలుగా నిరంతర కృషి నిలుపుతున్న నారాయణ విద్యాసంస్థలు విద్యార్థుల స్వరంతో ముఖ్య అభివృద్ధికి తోడ్పడాలని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ అన్నారు స్థానిక అశ్వరావుపేట రోడ్డులోని సోంబాబు పెట్రోల్ బంకు పక్కన అన్ని హంగులతో నారాయణ ఒలంపియాడ్ స్కూల్ నూతన భవన కార్యక్రమం నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వివిజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సొంగరోషన్ కుమార్ చేతుల మీదగా నారాయణ ఒలంపియాడ్ స్కూల్లోనూతనభవనాన్ని ప్రారంభించారు రాష్ట్రవ్యాప్తంగా 200 బ్రాంచ్లుపైగా ఉన్న నారాయణ విద్యాసంస్థలు డైరెక్టర్ రమాదేవి ఆధ్వర్యంలో దిన దిన అభివృద్ధి చెందుతూ అనేక మంచి విద్యా సంస్థలను తీర్చిదిద్దుతున్నారు ఈ కార్యక్రమంలో కరాటం రాంబాబు తో కూటమి నాయకులు పాల్గొన్నారు

## జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో కేంద్ర బృందం పర్యటన



**తాళ్లపూడి, 5 జూన్ (మనం న్యూస్** : జలజీవన్ మిషన్ అద్వర్యం లో జరిగిన అభివృద్ధి పనులు పరిశీలించేందుకు ఒక బృందం తాళ్లపూడి మండలం రాగోలపల్లి గ్రామంలోను పోచవరం గ్రామం లోను పర్యటించారు. గ్రామాల్లో వుండే వాటర్ మరియు శానిటేషన్ కమిటీతో కలిసి జల జీవన్ మిషన్ బృందం పలు విషయాలను చర్చించారు. పోచవరం పంచాయతీ కార్యాలయానికి వచ్చిన కేంద్ర బృందానికి గ్రామ సర్పంచ్ కాకర్ల హేమలత, కార్యదర్శి రామలక్ష్మి లు పుష్ప గుచ్చం తో స్వాగతం పలికారు. అనంతరం గ్రామానికి కేటాయించిన పనులు వివరాలను ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ.ఈ. లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం లోనే టీడీపీ నాయకులు అనపర్తి ప్రసాద్ తమ గ్రామం లో త్రాగు నీటి అవసరాలను, పైపులైన్, ట్యాంక్ చేపట్టాల్సిన పనులు గురించి కేంద్ర బృందానికి తెలిపారు. నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు జలజీవన్ మిషన్ ద్వారా చేసిన పనులు కాకుండా పంచాయతీ ద్వారా ఎప్పటి కప్పుడు మరమ్మత్తు పనులు, భూమిలో పాడైపోయిన పైప్ లు మారుస్తూనే ఉన్నామని తెలిపారు. జల జీవన్ మిషన్ కేంద్ర బృందం లో కె ప్రకాష్, జె శ్రీమన్నారాయణ, ఏ. ప్రవీణ్, లు విచ్చేయగా వారికి ఆర్. డబ్ల్యూ.ఎస్ ఈ.ఈ.బీవీ గిరి, ఏ.ఈ సూర్జహాన్ లు పనులు గురించి వివరించారు. గ్రామాల్లో సరఫరా చేసే నీటి ని ఏ విధంగా పరిసీలిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఇదే సందర్భం లో పలు చోట్ల మొక్కలు నాటే కార్యక్రమం లో కేంద్ర బృందం పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం మానవ మనుగడ కాపాడదాం





**తాళ్లపూడి, 5 జూన్ మనం న్యూస్ :** మొక్కలు నాటితేనే భవిష్యత్ లో ఈ సమాజం లో మానవుని మనుగడ మెరుగ్గా ఉంటుందని తాళ్లపూడి ఎంపీపీ పోసిరాజు అన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయం లో ఎం.ఆర్.జి.ఎస్ అధికారులు అద్వర్యం.లో మొక్కలు నాటారు. రావూరుపడు లో టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ రేకపల్లి ముత్యాలరావు అద్వర్యం లో మొక్కలు నాటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప సర్పంచ్ తోట రామకృష్ణ అద్వర్యం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెద్దేవం గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.సాంబ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ పాల్గొన్నారు. ప్రజలందరూ కూడా ఇంటికొక మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పై ఉందని తెలియజేశారు. కూటమి నాయకులు నామన చిన్న బూరయ్య, గంగిరాజు దివాకర్, బట్టు రమేష్ పాల్గొన్నారు. జూన్ 5 పర్యావరణ దినోత్సవం సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా వేగేశ్వరపురం పంచాయతీ లో మొక్కలు నాతే కార్యక్రమాన్ని చేపట్టారు. సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశు రామారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం లో డ్వాక్రా వివోలు సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులు, వికలాంగులకు ఇబ్బంది కలిగించవద్దు



**తాళ్లపూడి, 5 జూన్ మనం న్యూస్** : రేషన్ పంపిణీ నూతన విధానం లో వృద్ధులకు, వికలాంగులకు ఇబ్బంది కలగకుండా రేషన్ పంపిణీ షాప్ ల వద్ద కాకుండా నేరుగా ఇంటికే పట్టుకెళ్లి ఇవ్వాలని అదేశించారు. తాళ్లపూడి లోని ఇరువురు వృద్ధులకు ఆర్డీఓ స్వయంగా రేషన్ అందచేశారు. వారి పేరు, క్షేమ సమాచారాల్ని ఆరా తీశారు. అనంతరం రేషన్ ప్రతి నెలా ఇంటి వద్దకే తెచ్చి అప్పగిస్తారని ఆర్డీవో భరోసా ఇచ్చారు. తాళ్లపూడి మండల ఆర్. ఐ రామకృష్ణ, విఆర్వో లు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాలనీలో రేషన్ షాప్ ఏర్పాటు చేస్తాం



తాళ్లపూడి, 5 జూన్ మనం న్యూస్ : అన్నదేవరపేట పంచాయతీ పరిధి లోని వైఎస్సార్ కాలనీ లో నివాసం ఏర్పాటు చేసుకున్న పలుగ్రామల ప్రజలకు ప్రతి నెలా రేషన్ తెచ్చికోవడానికి 5 కిలోమీటర్లు వెళ్ళాలి వార్తకు కొవ్వూరు ఆర్డీఓ స్పందించారు. సప్లిమెంటరీ స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసి వారందరికీ రేషన్ పంపిణీ చేస్తామని కొవ్వూరు ఆర్డీఓ రాణి శుష్మిత పేర్కొన్నారు. ఆమె రేషన్ షాప్ ల్లో వృద్ధులకు రేషన్ పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించేందుకు తాళ్లపూడి విచ్చేసారు.

## డీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఏపీఎస్ఆర్టీసీ వారి రిక్వెస్ట్ స్టాపు సదుపాయం



**అమలాపురం జూన్ 5 మనం ప్రతినిధి :** నేటి నుంచి ప్రారంభం అగుచున్న డీ.ఎస్.సీ పరీక్షలకు సంబంధించి బి.వి.సి ఇంజనీరింగ్ కాలేజ్, భట్లపాలెం మరియు శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజ్, చెయ్యేరు లలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినందున ఏపీఎస్ఆర్టీసీ వారు ఆయా రూట్ల లో తిరిగే బస్సుల సిబ్బందికి పరీక్షల నిమిత్తం హాజరయ్యే అభ్యర్థులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా తగు సూచనలు చేయడం తో పాటు ఏపీఎస్ఆర్టీసీ, అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్.టి.పి రాఘవ కుమార్ రెండు పరీక్ష కేంద్రాలను గురువారం నాడు సందర్శించి ఆయా కాలేజీల సమీపంలో రిక్వెస్ట్ స్టాపులను ఏర్పాటు చేసినారు. ఈ మేరకు పేరూరు వై-జంక్షన్ కువెళ్ళు దారిలో బీ.వీ.సీ ఇంజనీరింగ్ కాలేజ్ భట్లపాలెం జంక్షన్ వద్ద గల విజయదుర్గా హెూమ్ నీడ్స్ అండ్ ఫర్నిచర్ షాపు ప్రక్కన మరియు శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజ్ చెయ్యేరు వద్ద రిక్వెస్ట్ స్టాపు బోర్డులను ఏర్పాటు చేసినారు. జిల్లా పరిధిలోని నాలుగు డిపోలకు సంబంధించిన అధికారులకు, సిబ్బందికి కూడా సూచనలు ఇవ్వడమైనది. కావున డీఎస్సీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. డీఎస్సీ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు అభినందనలు తెలియజేసినట్లు డిపో మేనేజర్ సి హెచ్ ఎస్ ఎన్ మూర్తి తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో డీఎస్సీ పరీక్షలను నిర్వహించాలి

జూన్ 6 నుంచి జూన్ 30 వరకు డీఎస్సీ పరీక్షలు

ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2. 30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు

బివిసి ఇంజనీరింగ్ కళాశాల.. కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలోని శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షా కేంద్రాలు

అమలాపురం కలెక్టరేట్లో కమాండ్ కంట్రోల్ రూమ్.. అమలాపురం జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు

అభ్యర్థులు ఒక గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

జిల్లాలో పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులందరికీ జిల్లా యంత్రాంగం తరపున ఆల్ ది బెస్ట్

జాయింట్ కలెక్టర్ టి నిషాంతి





**కాట్రేనికోన జూన్ 5 మనం ప్రతినిధి :** డీఎస్సీ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి అధికారులను ఆదేశించారు. గురువారం పరీక్షా కేంద్రాలైన అమలాపురం రూరల్ మండలం బట్లపాలెంలోని బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల, కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలోని శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ జిల్లా ఎస్పీ బి కృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఆయా కళాశాలలో సమావేశం నిర్వహించి లైన్ డిపార్ట్మెంట్ల అధికారులకు, కళాశాల యాజమాన్యాలకు తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 6 నుంచి జూన్ 30 వరకు బట్లపాలెంలోని బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల, చెయ్యేరు గ్రామంలోని శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో ఆన్లైన్ పద్ధతిలో డీఎస్సీ పరీక్షలు ను నిర్వహించనున్నామన్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్ పాఠశాలలు ,మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలు ,ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమం స్కూళ్లు లలో స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు , జువెనైల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ స్కూళ్లలో సెకండరీ గ్రేడ్ టీచర్లు ,ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ పాఠశాలలలో సెకండరీ గ్రేడ్ టీచర్లు, ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు సంబంధించి మెగా డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నామన్నారు .ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్ల లో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజీలో ఒక్కో సెషన్ కి 160 మంది చొప్పున, బివిసి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో ఒక్కో సెషన్ కి 170 మంది చొప్పున పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు ఆన్లైన్ పద్ధతిలో నిర్వహిస్తున్నందున కంప్యూటర్లు సాంకేతిక పరికరాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనిచేసేలా కళాశాల యాజమాన్యాలు చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్య కన్నా పది శాతం కంప్యూటర్లను అదనంగా ఉంచుకోవాలన్నారు. పరీక్షలు జరిగే సమయాలలో విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అభ్యర్థులకు త్రాగునీరు అందించేలా, కళాశాల ప్రాంగణాలలో చక్కని పారిశుద్ధ్యం నిర్వహించేలా పంచాయితీ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో అత్యవసర వైద్య సహాయం కోసం వైద్య సిబ్బందిని, అంబులెన్సను అందుబాటులో ఉంచాలన్నారు. భ్యర్థులు పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకునేలా ఆర్టీసీ అధికారులు ఆయా మార్గాలలో తగినన్ని బస్సులు నడపాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలయ్యేలా రెవెన్యూ అధికారులు , జిరాక్స్ షాపులు మూసి ఉంచేలా పోలీస్ అధికారులుచర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలను సిసిటీవీ పర్యవేక్షణలో నిర్వహించాలన్నారు. ఎంఈఓ స్థాయి అధికారిని డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా నియమించి హాల్ టికెట్స్, నామినల్ రోల్స్ లలో చిన్న తప్పిదాలు ఉంటే సరైన గుర్తింపు కార్డుతో పరీక్షలకు అనుమతించి.. అనంతరం సరిచేసిన తప్పులను నివేదిక రూపంలో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కు నివేదించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇద్దరు డిప్యూటీ ఈవో స్థాయి అధికారులతో నియమించిన ఫ్లయింగ్ స్క్వాడ్లు పరీక్షల నిర్వహణను పర్యవేక్షించాలన్నారు. దివ్యాంగ అభ్యర్థులకు వారి అభ్యర్థన మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎంపిక చేసిన సహాయకులను (స్క్రైబ్)లను అనుమతిస్తారన్నారు . అమలాపురంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి పరీక్షా కేంద్రానికి మార్గాన్ని చూపిస్తూ సైన్ బోర్డులను అమలాపురం ఆర్డీవో ఏర్పాటు చేయాలన్నారు. సంబంధిత కళాశాలలో కళాశాల యాజమాన్యాలు సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రత్యేకంగా టాయిలెట్లు, వాష్ రూమ్లు ఏర్పాటు చేసేలా యాజమాన్యం చర్య తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు కనీసం ఒక గంట ముందు చేరుకోవాలని సూచించారు. అమలాపురం కలెక్టరేట్లో ఉదయం 7.30 నుంచి సాయంత్రం 8 గంటల వరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సమస్యలను పరిష్కరించడానికి అమలాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్(ఫోన్ నెంబర్ :9866387500) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులందరికీ జిల్లా యంత్రాంగం తరపున జాయింట్ కలెక్టర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. జిల్లా ఎస్పీ బి కృష్ణ రావు మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి మెగా డీఎస్సీ దస్త్రంపై తొలి సంతకం చేసిన నేపథ్యంలో డీఎస్సీ పరీక్షలను పటిష్టంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు నిర్వహిస్తున్న రోజుల్లో పరీక్షా కేంద్రాలలో సబ్ ఇన్స్పెక్టర్ లు ఉండి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షిస్తారన్నారు. అమలాపురం పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రాలలోకి అనుమతించేటప్పుడు గుర్తింపు కార్డులను పూర్తిగా తనిఖీ చేయాలన్నారు. ట్రాన్స్పోర్ట్ అధికారులు ఆటో యూనియన్లతో మాట్లాడి పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సరైన సమయానికి చేరుకునేలా ఆయా మార్గాలలో ఆటోలు నడిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ బి ఆర్ వి పి ప్రసాద్ అమలాపురం ఆర్డీవో కే మాధవి, డిఇఓ షేక్ సలీం భాష, సమగ్ర శిక్ష స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మమ్మీ, డిఎంహెచ్ఓ దుర్గారావు దొర, డిపిఓ శాంత లక్ష్మి, బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల చైర్ పర్సన్ బి కృష్ణ సతీష్, ప్రిన్సిపల్ టీవీజె రామారావు, ఎగ్జామినేషన్ చీఫ్ సూపరిండెంటెంట్ అడబాల కుమార్, శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజ్ కరస్పాండెంట్ డివిఎన్ఎస్ వర్మ, ప్రిన్సిపల్ రత్నం రాజు ఎగ్జామినేషన్ చీఫ్ సూపర్డెంట్ ఎం కృష్ణంరాజు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలిసిన బాధ్యత అందరిపై ఉంది



**కలిదిండి , జూన్ 05,మనం న్యూస్ :** ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాస్ రావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో" ప్రపంచ పర్యావరణ దినోత్సవ" సందర్భంగా అధికారులు కూటమి నాయకులు తో కలిసి పంచాయితీ. అంగన్వాడి స్కూల్. రైతు భరోసా కేంద్రాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం శ్రీనివాస రావు మాట్లాడుతూ సంతోషకరమైన మరియు ఆరోగ్యకరమైన జీవితానికి ప్రకృతి రక్షణ మరియు పర్యావరణ పరిరక్షణ అవసరమని అందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేలా ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు. అలాగే నేడు కాలుష్యము నిరంతరం పెరుగుతుందని కాలుష్యం వలన ప్రకృతికి ముప్పు వాటిలో ప్రమాదం ఉందని సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వాడకాన్ని దూరం పెట్టేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తిరుమాని పాండురంగారావు. ఒడుగు గణపతి.బళ్లా రాజు. తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు. దున్నా సత్యనారాయణ. పంచాయితీ కార్యదర్శి గంగా శంకర్. విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ వెంకటేష్. అంగన్వాడీ. ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ భూమిలో అక్రమ నిర్మాణాలు





**కైకలూరు, జూన్ 05, మనం న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని రాచపట్నం గ్రామపంచాయతీ పరిధిలో కలిదిండి వెళ్ళే ఆర్ అండ్ బి రోడ్ ప్రక్కన ఉన్న ఇరిగేషన్ భూమిని వరహాపట్నం గ్రామానికి చెందినవారు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా పంచాయితీ, రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం పై రాచపట్నం గ్రామస్థులు మండిపడుతున్నారు. ఒక పంచాయితీ పరిధిలో మరో పంచాయితీ వారు వచ్చి స్థలాన్ని ఆక్రమిస్తుంటే వారిని అడ్డుకునే అధికారులు లేరంటూ వాపోతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే అక్రమ నిర్మాణాలు తొలగించాలని డిమాండ్ చేశారు. స్థానిక పంచాయతీ పరిధిలో ఉన్న వారికి ఇళ్ళ స్థలాలు లేక ఇబ్బంది పెడుతుంటే, ఖాళీగా ఉన్న ఈ ఇరిగేషన్ భూమిని పక్క పంచాయితీ వారు ఆక్రమించుకుని స్వాధీనం చేసుకుంటే ఎట్లా అని, వెంటనే ఆక్రమణలు తొలగించాలని గ్రామస్థులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెలివెల, పూలపల్లి గ్రామాల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం





**పాలకొల్లు, జూన్ 5,మనం ప్రతి నిధి :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాలకొల్లు మండలం వెలివెల, పూలపల్లి గ్రామము లో మొక్కలు నాటుట మరియు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణ పట్ల అవగాహన ప్రతిజ్ఞా కార్యక్రమము జరిగినది.ఈ యొక్క కార్యక్రమములో గ్రామ సర్పంచ్ కందుల వెంకటేశ్వర రావు , ఎంపీటీసీ సభ్యులు గెడ్డం కుటుంబరావు , గ్రామ కార్యదర్శి యాళ్ళ సతీష్,గ్రామ టీడీపీ అధ్యక్షుడు కండిబోయిన నాగేశ్వరరావు , జిన్నూరు పంట కాలువ ఉపాధ్యక్షులు కండిబోయిన నాగరాజు , కొప్పినీడి శ్రీనివాస్ ,శివ కూటమి ప్రభుత్వ నాయకులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగినది.అదేవిదంగా పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామ పంచాయితి కార్యాలయం వద్ద మరియు ఇతర ప్రాంతాల్లో ప్రభుత్వం వారు పెట్టిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే ప్రోగ్రాం గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వివి శ్రీహరి రాజు,గుబ్బల ప్రసాద్ పాలపర్తి చాంద్ రాజ్ ,నున్నబోయిన నాగరాజు, గూడూరి లక్ష్మణ్, గోనేడ రామకృష్ణ స్వామి, సెక్రటరీ పాలా శ్రీనివాస్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న చింతలపూడి ఎమ్మెల్యే



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 5 మనం న్యూస్** : ఆసుపత్రికి వచ్చిన ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించండి అని అన్నారు జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న చింతలపూడి శాసనసభ్యులుసొంగ రోషన్ కుమార్ మరియు కూటమి నాయకులు

# ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కు కృషి చేయాలి

ఒకే ఒక్క భూమి – ప్రత్యేకమైన – అందమైన గ్రహం కాపాడుకుందాం






**మైలవరం జూన్ 05 మనం న్యూస్:** ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కు కృషి చేయాలని యల్.బి.ఆర్.సి.ఈ ప్రిన్సిపాల్ కె.అప్పా రావు తెలిపారు. "జూన్ -5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం -2025" సందర్భంగా కళాశాలలో కళాశాల జాతీయ సేవా విభాగం మరియు ప్రకృతి క్లబ్ వారు సంయుక్తంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు మాట్లాడుతూ చెట్లను అడవులను నరకడం వల్ల పచ్చని సమతుల్య వాతావరణం లేకుండా ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్నాయని కావున ప్రతి ఒక్కరు విధిగా మొక్కలను పెంచి రాబోయే రోజుల్లో ఆకుపచ్చని పసిడి ఆంధ్రప్రదేశ్ కు కృషి చేయాలని, వాహనాల నుండి వెలువడే కాలుష్యాన్ని, నదీ జలాల, పారిశ్రామిక వాడల నుండి వెలువడే వ్యర్థాలను అరికట్టి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని , మట్టిని సంరక్షించుకోవాలని తెలిపారు విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి పలు రకాల వృక్షాలను నాటారు. ఈ సందర్భంగా డీన్ ఇండస్ట్రీస్ %డ% రిలేషన్ వి. సూర్యనారాయణ మాట్లాడుతూ మన భవిష్యత్తును సంరక్షించాలంటే ప్రకృతి పరిరక్షణ ఎంతో అవసరం. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించాలి," అని, ఈ తరహా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ సంబంధిత అవగాహన పెరిగి, వారిలో బాధ్యతాభావం పెరుగుతుందని తెలిపారు. కళాశాల డీన్ అఫ్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఎస్.పిచ్చిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణంలో విపరీతంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయని రాబోయే రోజుల్లో మానవ మనుగడకు, జీవ రాశులకు పెనుముప్పుని కావున పచ్చదనాన్ని బాగా పెంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని, వ్యర్థ పదార్థాలను, నీటి, వాహన కాలుష్యాన్ని, ధ్వని కాలుష్యాలను నియంత్రించి ఓజోన్ పొర పరిరక్షణకు తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.అప్పారావు, డీన్ ఇండస్ట్రీస్ %డ% రిలేషన్ వి. సూర్యనారాయణ, డీన్ అఫ్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఎస్.పిచ్చిరెడ్డి, యన్.యస్.యస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.శివహరి ప్రసాద్, యస్. .ఉమా మహేశ్వర రెడ్డి, సివిల్ విభాగపు యన్.యస్.యస్, ఇన్చార్జ్, ఈశ్వర్ రామ్, ప్రకృతి క్లబ్ కోఆర్డినేటర్స్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఆలపాటి సురేష్ గారికి అభినందనలు



సీనియర్ జర్నలిస్ట్ హనుమాన్ జంక్షన్ కు చెందిన ఆలపాటి సురేష్ గారు ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సురేష్ గారిని అభినందిస్తున్న హనుమాన్ జంక్షన్ జర్నలిస్టులు ..

మనం
హనుమాన్ జంక్షన్

## కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ పదవి స్వీకార ప్రమాణానికి అట్టహాసంగా తరలిన నెట్టెం రఘురాం

### నెట్టెంరఘురాం వెంట తరలి వెళ్లిన ఎమ్మెల్యే రాజగోపాల్ తెలుగుదేశం నేతలు కార్యకర్తలు





**జగ్గయ్యపేట జూన్ 5 మనం న్యూస్ :** కేడీసీసీ బ్యాంకు చైర్మన్ గా విజయవాడలో పదవీ స్వీకార ప్రమాణం చేసేందుకు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురాం జగ్గయ్యపేట నుంచి నేతలు కార్యకర్తలు, అభిమానులు తరలిరాగా అట్టహాసంగా విజయవాడకు తరలి వెళ్లారు. ఉదయం నెట్టెం రఘురాం నివాసంలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ , నేతలు కార్యకర్తలు అభిమానులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి నెట్టెం రఘురాం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తో కలిసి విజయవాడకు బయలుదేరిన నెట్టెం రఘురాం వెంట జగ్గయ్యపేట వత్సవాయి పెనుగంచిప్రోలు మండలాలకు చెందిన తెలుగుదేశం నేతలు కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వెళ్లారు.అంబారుపేట సత్తెమ్మ తల్లి దేవాలయంలో నందిగామ నియోజకవర్గ నేతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెట్టెం రఘురాం ఇబ్రహీంపట్నం అడ్డరోడ్డులో మైలవరం నియోజకవర్గం నుంచి తరలివచ్చిన టిడిపి శ్రేణుల తో కలసి భారీ ర్యాలీతో బందరు రోడ్డు లోని కేడీసీసీ రీజనల్ కార్యాలయానికి తరలి వెళ్లారు. కార్యాలయంలో పదవీ స్వీకారం అనంతరం తుమ్మల పల్లి కళాక్షేత్రంలో నెట్టెంరఘురాం అభినందన సభ లో మంత్రులు ,ఎంపీ ఎమ్మెల్యేలు ప్రముఖులు రఘురాం క్రమశిక్షణ కలిగిన నేతగా పార్టీ ఉన్నతే లక్ష్యంగా నెట్టెంరఘురాం చేసిన సేవలను కొనియాడారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం







**వీరులపాడు మండలం: 5 జూన్ మనం న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం లొ భాగంగా చెన్నారావుపాలెం ప్రపంచ పర్యావరణ దినోత్సవంసచివాలయం కార్యదర్శి ఆధ్వర్యంలో మొక్కలు నాటటం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ నాయకులు మరియు సర్పంచ్ కలసి పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ ప్రకృతినీ పరిరక్షణ మనందరి బాధ్యత. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ వద్దు కాటన్ ఏ ముద్దు ప్లాస్టిక్ నిషేధం ప్రాణాలను కాపాడుదాం. ప్లాస్టిక్ నిషేధిత పర్యావరణాన్ని కాపాడుదాం. ప్లాస్టిక్ ని ఉపయోగించవద్దు పేపర్ బ్యాగ్స్ ను ఉపయోగించండి. పర్యావరణాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుంది. క్లాత్ తో మరియు జు నపనార తో చేసినటువంటి బాగ్స్ ని యూస్ చేయండి. ప్లాస్టిక్ ని వాడకండి. ప్లాస్టిక్ వాడకు ప్రాణాలను తీయకు. పచ్చదనాన్ని పెంపొందించడం ప్లాస్టిక్ వాడకాన్ని నిషేది ఇద్దాం. పర్యావరణాన్ని పరిరక్షించడం ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం. ప్రతి చెట్టు, నీటి బొట్టు, గాలి విలువను గుర్తించాల్సిన అవసరం ఉంది. మన భవిష్యత్తు తరాల కోసం శుభ్రమైన, హరితమయమైన ప్రపంచాన్ని సృష్టించేందుకు అందరం కలసి అడుగేద్దాం అన్నారు. ఈ కార్యక్రమం లో విలేజ్ హెల్త్ ఆఫీసర్ , ఉద్యానవన సహాయకురాలు, ఎ న్ ఎం,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం ప్రభుత్వ బాధ్యత

### ఉద్యోగుల సమస్యలు ఒక్కొక్కటిగా అన్నీ పరిష్కరిస్తాం

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర కౌన్సిల్ మహాసభలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

### ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి నూటికి నూరు శాతం సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపిన మంత్రి దుర్గేష్





విజయవాడ, జూన్ 5, మనం న్యూస్: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు సీఎం, డిప్యూటీ సీఎంల దృష్టికి తీసుకెళ్లి ఒక్కొక్కటిగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గురువారం విజయవాడ ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర కౌన్సిల్ మహాసభలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు తాము చేసిన పనికి ఏరోజు జీతమొస్తుందో తెలియని పరిస్థితి నుండి కూటమి ప్రభుత్వంలో ఒకటో తేదీనే జీతాలు అందించే పరిస్థితికి తీసుకువచ్చామన్నారు. ఉద్యోగస్తులు కోరుకున్నట్లుగా ప్రతి నెలా మొదటి తేదీనే జీతం అందేలా చట్టబద్ధమైన ప్రక్రియకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగుల సమస్యపై స్పష్టమైన కార్యాచరణ ఏర్పాటు చేసి అమలు చేసే విషయంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందన్నారు. ప్రభుత్వంతో చర్చించి ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. పరిపాలనలో ఉద్యోగుల పాత్ర అమోఘం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు అందించిన ఉద్యోగ సంఘ నాయకత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గడిచిన ఐదేళ్ల కాలంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటే అరెస్ట్ ల భయం ఉండేదని గుర్తుచేశారు. ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి నూటికి నూరు శాతం సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సిట్టింగ్ జడ్జితో గానీ లేదా విశ్రాంత జడ్జితో గానీ సమస్యలపై అవగాహన తీసుకురావాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం లేవనెత్తిన డిమాండ్ ను ఏకీభవిస్తున్నానన్నారు.ఉద్యోగులు, ప్రభుత్వం పరస్పర సహకారంతో పని చేసి పాలనను మరింత ప్రజామోదంగా తీర్చిదిద్దుదామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగులకు మేలు చేయాలన్న తపనతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఉద్యోగులకు, ప్రభుత్వానికి మధ్య సమస్యల సమన్వయం కోసం ఎన్టీఆర్ హయాంలో ట్రిబ్యూనల్ ఉండేదని, గత ప్రభుత్వం దీన్ని రద్దు చేసిందన్నారు. ట్రిబ్యూనల్ ఏర్పాటు అంశంపై సీఎం చంద్రబాబునాయుడుతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల విషయంలో నిబద్ధతతో పనిచేస్తున్నారని వివరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో ఉద్యోగుల పాత్ర మరవలేనిదని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ నాయకత్వాన్ని అభినందిస్తున్నానన్నారు. ఉద్యోగుల సమస్యలపై సంఘ ప్రతినిధులు డిప్యూటీ సీఎంతో చర్చించేందుకు చొరవ తీసుకుంటానన్నారు. కార్యక్రమం అనంతరం ఉద్యోగ సంఘాలు మంత్రి కందుల దుర్గేష్ కు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, అసోసియేషన్ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుత పర్యాటక కేంద్రంగా మంగినపూడి బీచ్

### మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్ చేతుల మీదుగా అట్టహాసంగా మసులా బీచ్ ఫెస్టివల్ -2025 ప్రారంభం

### ఫెస్టివల్ ఏర్పాట్లను చేసిన మంత్రి కొల్లు రవీంద్ర, అధికార యంత్రాంగాన్ని ప్రశంసించిన మంత్రి దుర్గేష్

### సమగ్ర బీచ్ ఫెస్టివల్ గా రూపొందించిన తీరును కొనియాడిన మంత్రి కందుల దుర్గేష్

### బీచ్ ఫెస్టివల్ విజయవంతం కావాలని ఆకాంక్షించిన మంత్రి దుర్గేష్









**మచిలీపట్నం జూన్ 4 మనం బ్యూరో :** మసులా బీచ్ ఫెస్టివల్ తో బందరు కొత్త రూపు సంతరించుకుందని, త్వరలో ఈ ప్రాంతాన్ని అద్భుత పర్యాటక కేంద్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం సమీపంలోని మంగినపూడి సముద్రతీరంలో మసులా బీచ్ ఫెస్టివల్ -2025 ను ఎక్సైజ్ శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ అట్టహాసంగా ప్రారంభించారు. మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో పర్యాటక శాఖ,ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, కృష్ణా జిల్లా అధికార యంత్రాంగం సంయుక్తంగా మచిలీపట్నం మంగినపూడి బీచ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మళ్లీ కళా, సాంస్కృతిక వైభవం వెలుగొందేలా 'మసులా బీచ్ ఫెస్టివల్ - 2025' కు చేసిన ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారు. అంతేగాక అమరావతి ఐకానిక్ టవర్, అసెంబ్లీ ఆకారంలో తయారు చేసిన ముఖ ద్వారం (గేట్ వే ఆఫ్ అమరావతి) ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు.వివిధ సముద్ర జీవుల్ని పోలిన ఆకారాలు, కయాకింగ్, కనోయింగ్ వంటి జలక్రీడలు, పారా గ్లైడింగ్ తదితర గేమ్స్ ఆకట్టుకునే రీతిలో సందర్శకులను ఆకర్షించేలా ఏర్పాటు చేయించిన మంత్రి కొల్లు రవీంద్రను ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మసులా బీచ్ ఫెస్టివల్ మనసు దోచేలా ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని బీచ్ ల గురించి మాట్లాడుతున్నారు అదే సందర్భంలో మంగినపూడి బీచ్ అభివృద్ధి గురించి మాట్లాడమని మంత్రి కొల్లు రవీంద్ర పలు సందర్భాల్లో తనను నిలదీశారని పేర్కొన్నారు. మసులా బీచ్ ఫెస్టివల్ కు ఇచ్చిన మాట ప్రకారం మంత్రి కొల్లు రవీంద్ర అద్భుత ఏర్పాట్లు చేయడం ఆనందాన్నిచ్చిందన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం, పీఎంల సహకారంతో మచిలీపట్నం బీచ్ ను అద్భుత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రపంచ పర్యాటకులను ఆకట్టుకునేలా కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అఖండ గోదావరి, గండికోటల పర్యాటక ప్రాజెక్టులను చేపట్టామని మంత్రి దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరంలోని చారిత్రాత్మక హేవలాక్ వంతెనను ఆధునికీకరించి అద్భుతంగా తీర్చిదిద్దనున్నామన్నారు. సూర్యలంక బీచ్ ను రూ.97 కోట్లతో అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర షింగ్ షెకావత్ ను కలిసిన సందర్భంలో రాష్ట్రానికి మరిన్ని పర్యాటక ప్రాజెక్టులను కేటాయించేందుకు సుముఖంగా ఉన్నారన్నారు. దీనికి సంబంధించిన డీపీఆర్ లు సిద్ధం చేయమన్నారని తెలిపారు. అందులో ఒకటి మంగినపూడి ప్రాజెక్టు అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ అంశంలో పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్, ఎండీ సహకారం అందిస్తున్నారన్నారు. పర్యాటక రంగానికి సీఎం చంద్రబాబునాయుడు పారిశ్రామిక హోదా కల్పించడంతో కూటమి ప్రభుత్వ ఏడాది కాలంలో ప్రఖ్యాత హోటల్స్, రిసార్ట్స్ రాష్ట్రానికి వచ్చాయని మంత్రి దుర్గేష్ వివరించారు. పారిశ్రామిక రంగానికి ఇచ్చే ప్రోత్సాహకాలు, రాయితీలన్నీ పర్యాటక రంగానికి ఇస్తామని చెప్పడంతో పెట్టుబడులకు పలువురు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. ఇప్పటికే విశాఖ పట్నం, విజయవాడ, ఢిల్లీలో ఇన్వెస్టర్స్ సమ్మిట్ లు నిర్వహించామన్నారు. రాష్ట్రానికి విశాల సముద్రతీరం, ప్రకృతి సౌందర్య ప్రాంతాలు, చారిత్రాత్మక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నాయని ఇన్వెస్టర్లకు వివరించామన్నారు. తద్వారా 15కు పైగా ప్రసిద్ధ హోటల్స్ తో అతిథ్య రంగంలో పెట్టుబడులకు ఎంవోయూలు చేసుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో పీపీపీ విధానంలో అన్ని పర్యాటక ప్రాంతాల్లో అందమైన హోటల్స్, రిసార్ట్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల క్రీడాకారులను ఇక్కడికి రప్పించిన ఘనత మంత్రి కొల్లు రవీంద్రకే దక్కుతుందన్నారు. కీ.శే. పింగళి వెంకయ్య చేత రూపకల్పన చేయబడిన మువ్వన్నెల జెండాను 100 అడుగుల ఎత్తు ఏర్పాటు చేసిన ఘనత, తద్వారా దేశభక్తిని కల్గించిన ఘనత మంత్రి కొల్లు రవీంద్రదే అన్నారు.ప్రతి ఒక్కరిలో జాతీయత భావం పెంపొందేలా ఆపరేషన్ సింధూర్ లో వినియోగించిన డ్రోన్ల మిషనరీ మోడల్ ప్రదర్శన ఏర్పాటు అద్భుతం అన్నారు.ఈ సందర్భంగా ఇంత మంచి కార్యక్రమంలో పాలు పంచుకునే అవకాశం కల్పించినందుకు గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, డీసీసీబీ చైర్మన్ రామకృష్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్, కలెక్టర్ బాలాజీ, ఎస్పీ, అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రోజూ ఉదయం మీరు తాగే టీ, కాఫీలకు బదులుగా దీన్ని తాగండి.. ఎన్నో అద్భుతాలు జరుగుతాయి..!



రోజూ ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేసిన వెంటనే చాలా మంది టీ, కాఫీలను సేవిస్తుంటారు. రోజు మొత్తం మీద టీ, కాఫీలను తాగే వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటుంది. అయితే ఉదయం టీ, కాఫీలను తాగడానికి బదులుగా ఒక పానీయాన్ని తాగండి. దీంతో మీకు టీ, కాఫీ తాగిన ఫీలింగ్ కలగడంతోపాటు అనేక పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇంతకీ ఆ పానీయం ఏదా.. అని అనుకుంటున్నారా.. అదేనండీ.. గ్రీన్ టీ. అవును అదే. ఉదయం మీరు తాగే టీ, కాఫీలకు బదులుగా గ్రీన్ టీని తాగి చూడండి. అద్భుతమైన లాభాలను పొందవచ్చు. గ్రీన్ టీని ఉదయాన్నే తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో రోజంతా క్యాలరీలు ఖర్చవుతూనే ఉంటాయి. శరీరంలో కొవ్వు చేరదు. ఫలితంగా కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. గ్రీన్ టీలో ఉన్న సీక్రెట్ ఇదే. ఇక దీని వల్ల ఇంకా అనేక లాభాలు కలుగుతాయి.

%రోగాలు దూరం..

గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లకు గ్రీన్ టీని నెలవుగా చెప్పవచ్చు. పాలిఫినాల్స్, కాటెకిన్స్ తదితర యాంటీ ఆక్సిడెంట్లు గ్రీన్ టీలో అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరానికి హాని చేసే ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. కణాలు దెబ్బ తినకుండా చూస్తాయి. దీంతో డయాబెటిస్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. క్యాన్సర్ కణాలు పెరగవు. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. గ్రీన్ టీని సేవించడం వల్ల అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతాయి. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, ఫ్లూ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరం రోగాలు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. ముఖ్యంగా బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్ల వల్ల వచ్చే రోగాల నుంచి విముక్తి లభిస్తుంది.

మెదడు యాక్టివ్‌గా..

గ్రీన్ టీలో కెఫీన్ ఉంటుంది. కానీ మీరు రోజూ తాగే టీ, కాఫీల కన్నా తక్కువ మోతాదులోనే ఉంటుంది. అందువల్ల గ్రీన్ టీని రోజుకు 2 కప్పుల వరకు నిరభ్యంతరంగా తాగవచ్చు. ఇక కెఫీన్ మనకు ఎలాగూ కొంత మోతాదులో శరీరానికి అవసరం అవుతుంది. కనుక ఆ అవసరాన్ని గ్రీన్ టీ తీరుస్తుంది. కెఫీన్ తోపాటు గ్రీన్ టీలో ఉండే ఎల్-థియనైన్ అనే సమ్మేళనం మెదడును చురుగ్గా ఉంచుతాయి. యాక్టివ్‌గా ఉండేలా చేస్తాయి. ఉత్సాహంగా ఉంటారు. బద్దకం పోతుంది. అప్రమత్తత పెరుగుతుంది. ఉదయాన్నే బద్దకంగా ఉందని భావించే వారు గ్రీన్ టీని సేవిస్తే ఎంతో హుషారు వస్తుంది. ఉత్సాహంగా పనులు పూర్తి చేయవచ్చు. గ్రీన్ టీని సేవించడం వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. మతిమరుపు తగ్గుతుంది. ముఖ్యంగా వృద్ధాప్యంలో అల్జీమర్స్ వంటి వ్యాధులు రాకుండా చూసుకోవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు.

షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్..

గ్రీన్ టీని గుండె ఆరోగ్యానికి లభించిన వరంగా చెప్పవచ్చు. దీన్ని తాగుతుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులను తొలగిస్తుంది. దీని వల్ల గుండె జబ్బులు రావు. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. గ్రీన్ టీని సేవిస్తుంటే షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. గ్రీన్ టీలో ఉండే పాలిఫినాల్స్ షుగర్ లెవల్స్‌ను నియంత్రించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. గ్రీన్ టీని తాగితే క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చు. పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకునే శక్తి గ్రీన్ టీకి ఉంది. గ్రీన్ టీని తాగుతుంటే చర్మం సురక్షితంగా ఉంటుంది. సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి రక్షణ లభిస్తుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. చర్మం కాంతివంతంగా మారి సహజసిద్ధంగా మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఇలా గ్రీన్ టీతో అనేక లాభాలను పొందవచ్చు. అయితే గ్రీన్ టీని నేరుగానే తాగాలి. అందులో చక్కెర కలపకూడదు. అప్పుడే అనుకున్న ఫలితాలను సాధించవచ్చు.